

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP


TRUTH | TRUST | IMPACT


# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 121 ఎడిటర్ : జి.రాజేష్ మంగళవారం 28 జులై 2026 పేజీలు : 6 వెల రూ. 4.00


## పొగాకు రైతులకు అండగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు



- రూ.188 కోట్లతో ధరల లోటు భర్తీ
- 94 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు.. కిలోకు రూ.20 ఇచ్చేందుకు నిర్ణయం
- రైతులకు నష్టం కలగకుండా పొగాకు ధరలు స్థిరీకరిస్తాం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు


2లో

# ఆగస్టు 1 నుంచి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం



- సూపర్ ఫైన్ బియ్యం కేజీ రూ. 52
- పచ్చి బియ్యం కేజీ రూ. 50
- తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం
- ఆగస్ట్ 1 నుంచి రాష్ట్రంలో అమలు
- డిసప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి

అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఊరట కలిగిస్తూ పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని విక్రయించనున్నట్లు ప్రకటించారు. బహిరంగ మార్కెట్లో విపరీతంగా పెరుగుతున్న ధరల నుంచి సామాన్యులను కాపాడేందుకు, ఏపీ ప్రజలకు అండగా నిలిచేందుకే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ఈ నిర్ణయం అమలు కోసం పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారంటూ పవన్ కల్యాణ్ కొనియాడారు. బీపీటీ సూపర్ ఫైన్ బియ్యం కేజీ రూ. 52, గ్రేడ్-1 పచ్చి బియ్యం (రా రైస్) కేజీ రూ. 50. బహిరంగ మార్కెట్ ధరలపై అత్యవసరంగా సమీక్షించి, రైస్ మిల్లర్లతో మాట్లాడి ప్రజలకు అందుబాటు ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం ఆఫీస్ ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది.



## డీఎస్సీ అంశంపై జగన్‌తో బహిరంగ చర్చకు సిద్ధం

- వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్, భూకుంభకోణాలపైనా చర్చిద్దాం
- జగన్‌కు 'క్రెడిట్ చోర్ డిజార్డర్' జబ్బు ఉంది



## ఇరాన్ ఆగ్రహం

- ఉక్రెయిన్‌కు హెచ్చరిక వాణిజ్య నౌకపై దాడి నావికుడు మృతి..
- మరొకరికి గాయాలు యుద్ధ ఉద్రిక్తతలు మరింత తీవ్రం

మిగతా 2లో

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలి



2లో

- ఐఐటీ, నీట్ లక్ష్యంగా కృషి చేయాలి
- మహేశ్వరం మోడల్ స్కూల్‌లో ప్రధాన కార్యదర్శి పర్యటన
- విద్యార్థులతో మమేకమైన సంజయ్ జాజు

## విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయి..



2లో

-విద్యార్థులకు మార్కులు రాకపోతే సీఎం నా మార్కులు తగ్గిస్తారు

-కృష్ణా జిల్లా పునాదిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి లోకేష్

## మాజీ ఎమ్మెల్యే పెద్దికి కెసిఆర్ పరామర్శ

ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ సిఎం



2లో

# ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి

ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగుల పనితీరు మారాలి

ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు

మిగతా 2లో



అమరావతి,**ఐఎన్‌బిటైమ్స్** ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్ నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అంచనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతో పాటు రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలను రైతులకు వివరించడంతోపాటు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. దీని నిమిత్తం క్యాంపెయిన్ మోడ్‌లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

## కేంద్రం హామీలు బుట్టదాఖలు



- కేసుల ఎత్తివేతపై కదలిక లేని ఉత్తర్వులు
- ఇలాగే వ్యవహరిస్తే మళ్లీ ఆందోళనలు
- న్యాయసాయం కోసం సాక్షి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభం
- కాక్రోచ్ జనతాపార్టీ నేతల వెల్లడి

ప్రజా పంపిణీ ద్వారా

## ప్రజలకు స్టీమ్ రైస్



- రాష్ట్రంలో అమలుకు సన్నహాలు
- 1000 మీ మార్డుల ఏర్పాటుకు కేంద్రం సహకారం
- రేషన్ బియ్యం లో 10 శాతం నూకల బియ్యం ఉండేలా చర్యలు
- రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్

## మాజీ ఎమ్మెల్యే పెద్దికి కెసిఆర్ పరామర్శ



హైదరాబాద్,జూలై27మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించేందుకు ఎర్రవెల్లిలోని నివాసం నుండి బయల ఁదేరి హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి చేరుకున్నారు. కేసీఆర్ యశోద ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని, ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. పెద్ది కుటుంబసభ్యులకు కేసీఆర్ మనోధైర్యాన్ని అందించారు. కేసీఆర్ వెంట బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు. రెండు రోజుల క్రితమే యశోద హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్న పెద్దికి ఆదివారం హనుమకొండలోని ఇంట్లో ఉదయం 7 గంటలకు తీవ్రమైన గుండెపోటు రాగా.. ఆయన భార్య స్వప్న వెంటనే దగ్గరలోని రోహిణి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. కార్డియాలజిస్ట్ మమతారెడ్డి నేతృత్వంలో వైద్యుల బృందం వేగంగా స్పందించి అత్యవసర వైద్యం అందించారు. అత్యవసర సీపీఆర్ అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డిని గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారని తెలిసిందే.

## విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయి ఫలితాలపై దృష్టిపెట్టాలి

కంకిపాడు, విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయని, ఫలితాలపై దృష్టిపెట్టాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడులోని జడ్పీ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతులు, విద్యా ప్రమాణాలపై మంత్రి ఆరా తీశారు. ముందుగా పాఠశాలలోని పదో తరగతి 'ఏ' సెక్షన్ విద్యార్థులతో మంత్రి సంభాషించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మీ సీనియర్స్ కంటే మీరు బాగా చదవాలి. గతేడాది పదో తరగతిలో 67శాతం మంది విద్యార్థులు మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్ర సరాసరి కంటే ఇది 11 శాతం తక్కువ. మీకు మార్కులు రాకపోతే సీఎం చంద్రబాబునాయుడ నా మార్కులు తగ్గిస్తారు. కాబట్టి మీరంతా బాగా చదవాలని వారిని ఉత్సాహపరిచారు. మీరు చేయాల్సిందల్లా బాగా చదవడమే..


విద్యార్థులకు పదో తరగతి చాలా ముఖ్యం. పది, ఇంటర్మీడియట్ చదివే సమయంలో నా జీవితంలో మార్పు వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. ఇప్పుడు మంచి మార్కులు వస్తేనే భవిష్యత్ బాగుంటుందని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ అందజేత, పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను మంత్రి ఆరా తీశారు. బాగుందని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ప్రజాప్రభుత్వంలో మధ్యాహ్న భోజనానికి ఫైన్ రైస్ ను వినియోగిస్తున్నామని చెప్పారు. రాగి జావ ఎంతమందికి ఇష్టం, చిక్కీ ఎంతమందికి ఇష్టం అని మంత్రి సరదాగా ప్రశ్నించగా అధికశాతం మంది విద్యార్థులు చిక్కీ ఇష్టమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రభుత్వం కృషిచేస్తోందని, అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తోందని, మీరు చేయాల్సిందల్లా బాగా చదవడమేనని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. చదువుకున్నది జీవితంలో ఎంతవరకు ఉపయోగపడుతున్నదన్నది ముఖ్యం, లోకజ్ఞానం కూడా అవసరమేనని పేర్కొన్నారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
## ఉన్నత శిఖరాలు చేరాలి

రంగారెడ్డి ప్రతినిధి, జూలై 27 : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా కష్టపడి చదివితే ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. సోమవారం మహేశ్వరంలోని తెలంగాణ మోడల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యంతో మమేకమై విద్యా బోధన, పాఠశాల వాతావరణంపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన సంజయ్ జాజు, తరగతులు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా, ఉపాధ్యాయులు సమర్థవంతంగా బోధిస్తున్నారా అనే అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులు చదువుతో పాటు తమ భవిష్యత్ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకుంటే అత్యున్నత విజయాలు సాధించడం సాధ్యమేనని చెప్పారు.

ముఖ్యమంత్రి కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి రాష్ట్ర అత్యున్నత పదవిని అధిరోహించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు తమ సామర్థ్యాన్ని విశ్వసించి ముందుకు సాగాలని ఆయన ప్రోత్సహించారు. క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర సాధనతో ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని విద్యార్థులకు వివరించారు. పలువురు విద్యార్థులను వ్యక్తిగతంగా పలకరించి వారి భవిష్యత్ ఆశయాల గురించి తెలుసుకుని అభినందించారు. తన విద్యార్థి దశలో ఒక ఉన్నతాధికారి పాఠశాలను సందర్శించడం తనలో సివిల్ సర్వీసుల పట్ల ఆసక్తిని పెంచిందని సంజయ్ జాజు గుర్తుచేశారు.

## ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి




అలాగే ఏ ప్రాంతాల్లో ఏయే పంట సాగు చేయాలనే దానిపై రైతులకు వివరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల విషయంలో కొంత గ్యాప్ ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరును చదివి వినిపించినప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందనను అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రంపచోడవరంలో విద్యార్థి శివాని ఆత్మహత్య చేసుకున్న ఘటనను సీఎం చంద్రబాబు అధికారుల వద్ద ప్రస్తావించారు. చదువులో టాపర్ అయిన శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందని అన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించిందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సీఎంకు వివరించారు.

మానసిన పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవడంతోపాటు టీచర్లకు కూడా అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అంశంపై జగన్‌తో బహిరంగ చర్చకు సిద్ధం

అమరావతి, డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆ పార్టీ అధినేత జగన్‌కు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. డీఎస్సీ అంశంపై జగన్‌తో బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, దమ్ముంటే చర్చకు రావాలని ఆయన అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న లోకేశ్, జగన్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ డీఎస్సీపై గొడ్డలి పార్టీ అధినేత చేస్తున్న ఆరోపణలపై చర్చకు నేను సిద్ధం. ఈ చర్చ కేవలం డీఎస్సీకే పరిమితం కాదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన లిక్కర్, భూ కుంభకోణాలపై కూడా చర్చిద్దాం అని సవాల్ విసిరారు. 2 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత టీడీపీది అయితే, ఐదేళ్లలో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయని నీచ చరిత్ర జగన్‌ది అని లోకేశ్ ధ్వజమెత్తారు. వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లను అమలుచేసి అత్యంత పారదర్శకంగా డిఎస్సీ నిర్వహిస్తే బురద జల్లుతున్నారు

## ఇరాన్ ఆగ్రహం

అంతర్జాతీయం, జూలై 27 : కాస్పియన్ సముద్రంలో ప్రయాణిస్తున్న తమ వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ బలగాలు దాడి చేశాయని ఆరోపించిన ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనలో ఒక నావికుడు మృతిచెందగా, మరో నావికుడు తీవ్రంగా గాయపడినట్లు వెల్లడించింది. తమ జాతీయ భద్రత, ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ఈ ఘటనకు పాల్పడిన వారికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించింది. పశ్చిమాసియాలో ఇప్పటికే ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో ఈ ఘటన మరింత ఆందోళనకు దారితీసింది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో తమకు ప్రత్యక్ష సంబంధం లేదని ఇరాన్ పునరుద్ఘాటించింది. అయితే రష్యా అందిస్తున్న ఉపగ్రహ సమాచారాన్ని ఇరాన్ వినియోగిస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ ఆరోపించారు. గల్ఫ్ ప్రాంతాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై సేకరించిన సమాచారాన్ని ఇరాన్ ఉపయోగిస్తోందని పేర్కొన్నారుఅమెరికా విధించిన ఆంక్షల నేపథ్యంలో చైనా సహా పలు దేశాల నుంచి వస్తువుల రవాణాకు కాస్పియన్ సముద్ర మార్గం ఇరాన్‌కు కీలకంగా మారింది. మార్గంలో వాణిజ్య నౌకపై దాడి జరగడం అంతర్జాతీయంగా ఆందోళనకు కారణమవుతోంది.

## ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు స్టీమ్ రైస్ అందేలా ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రజలకు స్టీమ్ రైస్ అందించడం ద్వారా వారికి పౌర సరఫరాల శాఖ సేవలను మరింత చేరువ చేయొచ్చని, దీనిద్వారా ప్రజలకు నాణ్యమైన బియ్యం అందడంతో పాటు, బియ్యం అక్రమ రవాణా నిరోధానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని దీనికి కేంద్ర పౌర సరఫరాల శాఖ సహకారం ఎంతో అవసరమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా సోమవారం ఆయన ఢిల్లీలో కేంద్ర పౌర సరఫరాల శాఖామంత్రి ప్రహ్లాద్ జోషి తో పాటు శాఖ ఉన్నతాధికారులను వరుసగా కలిశారు. నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ (ఎన్సీసీఎఫ్) ఎండీ అనీస్ జోసఫ్ ని కలిసి రాష్ట్రంలో 1000 "మీమార్టు" ల ఏర్పాటుపై తగిన సహకారం కోరుతూ ఎంఓయూ చేసుకున్నారు.

అనంతరం కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖ జాయింట్ సెక్రటరీ రవిశంకర్, పాలసీ అండ్ ఎఫ్సీఐ జాయింట్ సెక్రటరీ శిఖా ని కలిశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టబోయే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మనోహర్ సీఎంఆర్ సేకరణ, స్టీమ్ రైస్ పంపిణీ, మీ మార్టుల ప్రారంభం, రాష్ట్రం నుంచి విదేశాలకు ఎగుమతులు వంటి అనేక అంశాలను చర్చించారు.

ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్రంలోని 130 రైతు బజార్లు, 500 ప్రత్యేక పాయింట్ల ద్వారా తక్కువ ధరకే బియ్యం విక్రయాలను చేపడుతున్నవిషయాన్ని కేంద్ర మంత్రి వద్ద ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి రావల్సిన అనుమతులు, సహకారం, పెండింగ్ నిధుల విషయాలను ప్రత్యేకంగా మంత్రివర్యుల ముందుంచారు. రాష్ట్రంలోని 41 వేల పాఠశాలలు, 4 వేల వసతి గృహాల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో స్టీమ్ రైస్ వాడకం ద్వారా అందుతున్న నాణ్యమైన భోజనంపై సానుకూలత ఉందని, దీన్ని ప్రజాపంపిణీ వ్యవస్థకు అనుసంధానం చేసి పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోని ఒక జిల్లాలో మొదలుపెట్టేలా అనుమతి ఇవ్వాలని కోరారు. దీనికి కేంద్ర మంత్రి నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు.

బియ్యం సంచులపై ఆర్ఎఫ్ఐడీ ను ముద్రించడం ద్వారా అక్రమ రవాణా అరికట్టడానికి దోహదపడు తుందని, దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో అమలు చేయడానికి అనుమతి ఇవ్వాల న్నారు. రేషన్ బియ్యం లో 10 శాతం నూకల బియ్యం అందిస్తే, ప్రజా పంపిణీలో మంచి ఫలితాలు ఉంటాయని, దీన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు.

అలాగే పెండింగ్ ఉన్న నిధులను విడుదల చేయాలని కోరారు. అలాగే వివిధ అంశాలపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. మంత్రి వెంట పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు , పౌర సరఫ రాల సంస్థ ఎండీ ఢిల్లీరావు, తదితరులు ఉన్నారు.

## కేంద్రం హామీలు బుట్టదాఖలు

న్యూఢిల్లీ,జూలై27 నిరసనకారులపై పోలీసు చర్యలు కొనసాగుతున్నాయని, కేసుల ఉపసంహరణనపై కేంద్రం తమకు ఇచ్చిన మాటను ఉల్లంఘిస్తోందని 'కాక్రోచ్ జనతా పార్టీ' ఆరోపించింది. మళ్లీ దేశవ్యాప్త నిరసనలు ప్రారంభిస్తామని హెచ్చరించింది. కేంద్ర విద్యశాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత సీజేపీ తన నిరసనను విరమించింది. కేంద్రంతో చర్చల సమయంలో విద్యార్థులపై కేసులు ఎత్తివేతపై కేంద్రం అంగీకరించిందని సీజేపీ చెబుతోంది. కేసులు విత్ డ్రా చేయకుపోతే నేటి నుంచి మళ్లీ ఉద్యమి స్తామని హెచ్చరించారు. నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, అదుపులోకి తీసుకున్న విద్యార్థులను విడుదల చేయాలని మరియు వాలంటీర్లపై నిఘా, వేధింపులను ఆపాలని సీజేపీ డిమాండ్ చేసింది. నిరసనకారులపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘిస్తోదని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రాంకా ఎక్స్‌లో ఆరోపించారు. బీహార్, బెంగాల్‌లలో వందలాది విద్యార్థులను అరెస్ట్ చేస్తున్నారని, ఢిల్లీ, ఇతర రాష్ట్రాల్లో వందలాది మందిపై నిఘా ఉంచి వేధిస్తున్నారని, నిరసనకారులకు లాజిస్టిక్స్ సపోర్ట్ అందించిన వాలంటర్లను వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు కాక్రోచ్ జనతా పార్టీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసుల్లో చిక్కుకున్న విద్యార్థుల న్యాయస హాయం కోసం 'సాక్షి' అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించినట్లు సీజేపీ ప్రకటించింది.

నిరసన చేపట్టిన ఆందోళనకారులపై నమో దైన కేసులు ఉపసంహరించు కుంటామని కేంద్ర మంత్రులు తమకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అందువల్లే తాము నిరసనలు నిలిపివేశామన్నారు. కానీ, ఇంతవరకూ విద్యార్థులు, ఇతర నిరసనకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయలేదని తెలిపారు. అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్ వంటి రాష్ట్రాల్లో పలువురు ఆందోళనకారులను అరెస్టు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు.

### పొగాకు రైతులకు అండగా
## కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు

అమరావతి, పొగాకు రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని చర్యలు తీసుకుంటున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పొగాకు ధరల స్థిరీకరణతో పాటు రైతులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సుమారు రూ.188 కోట్ల వరకు భరించేందుకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. సోమవారం పొగాకు రైతులకు మెరుగైన ధరలు అందేలా కొనుగోళ్లను వేగవంతం చేయడం, ధరల స్థిరీకరణ, రైతులకు ధరల లోటు భర్తీ వంటి అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, టుబాకో బోర్డు, మార్కెటింగ్ శాఖ అధికారులు, బయ్యర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు.

పొగాకు రైతులను ఆదుకునే ఉద్దేశంతో 94 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేయాలని నిర్ణయించామని మంత్రి తెలిపారు. ధరల లోటు భర్తీ కింద రైతులకు కిలో పొగాకుకు రూ.20 చొప్పున అందించాలని నిర్ణయించామని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొగాకు రైతుల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో ఎక్కడా రాజీపడవద్దని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.రకం పొగాకు కిలో రూ.190, లో గ్రేడ్ పొగాకు కిలో రూ.110 మేర ధరలు తగ్గకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

# కీసర గ్రామం నుండి గండేపల్లి కి వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి కొద్దిపాటి వర్షానికే జలమయం

**పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**

ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల జూలై 27:
రోడ్డుకు ఇరువైపులా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపైకి చేరి ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తోంది.
తాటిగుమ్మి నందలూరు జుజ్జూరు గండేపల్లి, వీర్లపాడు మండలంలోని కొన్ని గ్రామాల నుండి కీసర, నందిగామ, విజయవాడ వెళ్లేందుకు ఈ రోడ్డునే ప్రధానంగా ఉపయోగిస్తారు. ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, రైతులు ఈ మార్గంలో ప్రయాణిస్తారు. కానీ వర్షం పడిన ప్రతిసారీ ఈ రోడ్డు చెరువును తలపిస్తోంది.
ఆదివారం కురిసిన స్వల్ప వర్షానికే రోడ్డుపై మోకాళ్ల లోతు వరకు నీరు నిలిచింది.
ద్విచక్ర వాహనదారులు నీటిలో నుంచే ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది.
బైక్‌లపై వెళ్లే వారు నీరు చిందుతుండగా ముందుకు సాగుతున్నారు. రోడ్డుపై నీరు ఉండటంతో చిన్న పొరపాటు జరిగినా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.ప్రధానంగా పాఠశాలలకు నడిచి వెళ్లే చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
యూనిఫాం, పుస్తకాలు తడిసిపోతుండడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.
గర్భిణీ స్త్రీలు, వృద్ధులు ఈ రోడ్డుపై నడవడానికి కూడా భయపడుతున్నారు.
అంబులెన్స్ వంటి అత్యవసర వాహనాలు కూడా ఈ సమయంలో రావడానికి ఇబ్బంది పడుతున్నాయి.
స్థానికులు మాట్లాడుతూ, "ఈ రోడ్డు వేసి 5 సంవత్సరాలు అవుతుంది.
కానీ ఇప్పటివరకు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మించలేదు.
కొంచెం వర్షం పడినా నీరంతా రోడ్డుపైనే నిలుస్తుంది.
పంచాయతీకి, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.
గ్రామానికి చెందిన ఒక ఉపాధ్యాయుడు మాట్లాడుతూ, "వర్షం వచ్చిందంటే స్కూల్ కి రావడమే కష్టం.
పిల్లలను బైక్ పై తీసుకెళ్లాలంటే ప్రమాదం. పుస్తకాలు, బ్యాగులు అన్నీ తడిసిపోతాయి.
ప్రభుత్వం వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి" అని కోరారు.
రైతులు కూడా తమ గోడు వెల్లడించారు. పొలాలకు వెళ్లేందుకు, పంటను నందిగామ కంచికచర్ల విజయవాడ మార్కెట్ కు తీసుకెళ్లేందుకు
ఈ రోడ్డునే ఆధారపడతామని, వర్షాకాలంలో గట్టిగా రెండు గంటలు వర్షం కురిస్తే డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయని తెలిపారు.
దీంతో తమకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఇదే రోడ్డుపై కొద్ది రోజుల క్రితం బైక్-సైకిల్ ప్రమాదం జరిగి ఇద్దరు గాయపడిన విషయం తెలిసిందే.
రోడ్డుపై నీరు నిలవడం, ఉండటం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.
గ్రామ ప్రజల ప్రధాన డిమాండ్ ఒకటే. కీసర నుండి గండేపల్లి వరకు ఉన్న ఈ రోడ్డుకు



ఇరువైపులా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలి. వర్షపు నీరు నిలవకుండా
పారుదలకు అవకాశం కల్పించాలి.
అధికారులకు
పలుమార్లు వినతిపత్రాలు అందించినా ఫలితం లేదని గ్రామస్తులు చెబుతున్నారు.
రాబోయే వర్షాకాలంలో మరింత ఇబ్బంది తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని, వెంటనే అధికారులు స్పందించి
కీసర-గండేపల్లి రోడ్డుకు శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని
గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా గండేపల్లి లో ఉన్న సెంటినీ బయో ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీకి అను నిత్యం వందలాది వాహనాలు వచ్చి పోవడంతో ప్రయాణికులు మరింత ఇబ్బంది పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. అధికారులు తక్షణమే స్పందించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## పదో తరగతి విద్యార్థిని శివానీ మృతి

**- సిఎం పర్యనటలో ఉత్సాహంగా మాట్లాడి..అంతలోనే ఆత్మహత్య**
**- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

అమరావతి,జూలై27




సీఎం చంద్రబాబు రంప చోడవరం పర్యటనలో తన ప్రసంగంతో ఆకట్టు కున్న పదో తరగతి విద్యార్థిని ఎం. శివాని చనిపోవడం చాలా విషాదం కలిగించిందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి శివాని మృతిపై సోమవారం రాజధాని అమరావతిలో ఆమె స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో వేదికపై ఉత్సాహంగా మాట్లాడిన శివానీ ఇక లేదంటే నమ్మలేక పోతున్నానని అన్నారు. ఎంతో భవిష్యత్ ఊహించుకుని.. కలలుకన్న గిరిజన బిడ్డ ఇలా తనువు చాలించడం బాధాకరమని పేర్కొన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు బలం కావాలి.. కానీ బలహీనత కాకూడదని వ్యాఖ్యానించారు. కారణాలు ఏమైనా తన కలలు నిజం కాకుండానే విద్యార్థిని తనువు చాలించిందని చెప్పారు. ఈ విద్యార్థిని మృతిపై పూర్తి దర్యాప్తు జరపాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. జీవితంలో సమస్యలు, కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడాలని విద్యార్థులు, యువతకు ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి సూచించారు. ఎవరూ ఒత్తిడి, నిరాశ, నిస్పృహలకు లోనుకా వొద్దని విద్యార్థులను కోరారు. ఎంతటి సమస్యకైనా పరిష్కారం ఉంటుందని స్పష్టం చేశారు. చనిపోవడానికి ఉన్న ధైర్యం బతకడానికి ఎందుకు చూపించరంటూ విద్యార్థులను ప్రశ్నించారు. బతికి ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు.
ల్లూరి మన్యం జిల్లాలో రంపచోడవరంలోని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శివాని 10వ తరగతి చదువుతోంది. జులై 24వ తేదీన రంపచోడవరంలో మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి
సీఎం చంద్రబాబుతోపాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శివాని.. తన ప్రసంగంతో అందరినీ ఆకట్టుకుంది. వచ్చే ఏడాది షైనింగ్ స్టార్ అవార్డు తీసుకుంటానని సీఎంకు ఆమె ధీమాగా చెప్పింది. దీంతో ఆ విద్యార్థిని పిలిచి.. సీఎం చంద్రబాబు తన పక్కన కూర్చొబెట్టుకున్నారు. శివాని మృతిపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఆమె మృతి పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలో కలహాల నేపథ్యంలో శివాని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.

## హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్,జూలై27 వరుస వివాదాల నేపథ్యంలో హైకోర్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలని చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేయడంపై బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. ఇది ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. రంగనాథ్ మీదున్న 63 కోర్టు ధిక్కరణలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఉన్నత న్యాయ స్థానం ఇన్ని ఉల్లంఘలనకు పాల్పడుతున్న అధికారిని ఇంకా కొనసాగిస్తే రూల్ ఆఫ్ లా అదుపు తప్పుతుందని, రంగనాథ్ స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమించాలని హైకోర్టు తెలిపిందన్నరు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంపదెబ్బలాంటిదన్నారు. రేవంత్ రెడ్డికి ఏ మాత్రం కూడా తెలంగాణను పరిపాలించే నైతిక అర్హత లేదని ఇవాళ హైకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా తేలిపోయింది. లక్షమంది పోలీసులున్న ఈ రాష్ట్రంలో హోంమంత్రి అయిన సిఎం హైకోర్టు స్థానిక పోలీసులెవరూ కూడా తెలంగాణ ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడలేరు. అందుకు ఆర్మీ అధికారులను ఆదేశించింది..


## కూకట్పల్లి నియోజకవర్గం లో పని అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 27
సోమవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్లో పర్యటించారు ప్రధానంగా..కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ సర్వేనెంబర్ 18లో కెసిఆర్ ప్రభుత్వంలో మాజీమంత్రి కేటీఆర్ సహకారంతో నాలుగు ఎకరాల పైచిలుకు భూమిలో పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తెలుగు ఉర్దూ మీడియం స్కూలు మరియు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి సహకారంతో 50 లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కానీ రేవంత్ సర్కార్ వచ్చాక కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట్ల రూపాయల విలువ చేసే భూములను కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేశారు. కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ భూమికి చుట్టూరా ఫినిషింగ్ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. వీలైనంత త్వరగా అధికారులు స్కూల్ నిర్మాణ పనులకు బడ్జెట్ కేటాయించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పాఠశాలలను నిర్మించాలని కోరారు. ప్రభుత్వం సహకారం అందించకపోతే కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పాఠశాల భవనాలను నిర్మిస్తామని ఎమ్మెల్యే మాధవరం అన్నారు. హైడ్రాధికారులు రెవెన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కబ్జాలు చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని ఎవరైనా కబ్జాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు .. అదేవిధంగా చెరువుల అభివృద్ధికి సహకరిస్తున్న హైడ్రా కమిషనర్ కు ధన్యవాదాలు తెలుపుతూ అభివృద్ధి చేస్తే కృతజ్ఞతలు చెబుతాం.. అలాగే ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే మాత్రం ఊరుకునేది లేదని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సభియా గౌసుద్దీన్.. మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ఎం, లింగాల ఐలయ్య, పిల్లి తిరుపతి, జిలాని, నూర్ ఖాన్, మోయిజ్, రియాజ్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కమిషనర్ జోన




ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ జూలై 27: వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోన ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 104 దరఖాస్తులు అందగా వాటిలో టౌన్ ప్లానింగ్- 36, ఇంజనీరింగ్- 37,రెవిన్యూ -8, హెల్త్ శానిటేషన్ -10, నీటి సరఫరా - 13 ఉన్నాయి. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి జూలై 27:
లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం రాత్రి మాచర్లలోని ఏబీసీ హాస్పిటల్ ప్రాంగణంలో నిరాడంబరంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2026--27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ అధ్యక్షుడిగా లయన్ డాక్టర్ గుర్రం రాజశేఖరరెడ్డి, కార్యదర్శిగా లయన్ ఎం. వెంకటపుల్లారావు, కోశాధికారిగా లయన్ పి. అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడిగా హనీఫ్ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా నూతన సభ్యులుగా డాక్టర్ విష్ణు,డాక్టర్ వెంకటేష్,డాక్టర్ హరీష్,ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ జున్నా చక్రధర్ రెడ్డి,డిగ్రీ కళాశాల డైరెక్టర్ కుర్రి పవన్ కుమార్ రెడ్డి,ప్రముఖ వ్యాపారవేత్త మొహిద్దీన్ లయన్స్ క్లబ్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్‌గా డాక్టర్ రామచంద్రరెడ్డి వ్యవహరించగా, కార్యక్రమ పర్యవేక్షణను డాక్టర్ కమలన్‌రావు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించేందుకు నూతన కార్యవర్గం కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి లయన్స్ సభ్యులు సాయి మార్కొండరెడ్డి, మకట్‌లాల్, వి. సాంబశివరావు,బి. సుబ్బారావు,నరేంద్ర సింగ్,వెంకట్ నారాయణ,జి. కేశవరెడ్డి,పాశం శ్రీనివాసరెడ్డి,కె. నాగేశ్వరరావు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వం సంక్షేమ విజయాలు ఇంటింటికి

**స్థానికమార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు**



ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల జూలై 27:
రెండు సంవత్సరాల కాల పరిమిథీలో కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలను ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచార కార్యక్రమాలు తెలియజేయాలని కంచికచర్ల మండల టిడిపి పార్టీ అధ్యక్షులు స్థానికమార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు సోమవారం బూతు కన్వీనర్లకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు ఆయన సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు సోమవారం కంచికచర్ల నందు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు కరపత్రాలను ప్రజలకు అంద చేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేసిన పలుసంక్షేమ కార్యక్రమా గురించిఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు సీనియర్ టిడిపి నాయకులు గుర్రం రామకృష్ణ టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా కిషోర్ మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ జానీ యూనిట్ ఇన్చార్జి వాసు బర్రెబూతు కన్వీనర్లు నగరగంటి ఏసోబు శేషం రమేష్ శంకర్ బర్రె పఠాన్ బాజికాన్ యాదల శ్రీను ఓర్సు రాజేష్ టౌన్ ప్రధాన కార్యదర్శి మేడి శీను మండల మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు భానవాత్ సైదులు నన్నపనేని వెంకటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మత్తులో పోలీసులపై కారుతో దూసుకెళ్లిన యువకుడు


హైదరాబాద్,జూలై27డ్రగ్స్ మత్తులో ఉన్న ఓ యువకుడు తనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపైకే కారుతో దూసుకెళ్లిన ఘటన హైదరాబాద్‌లో కలకలం రేపింది. ఈ ఘటనలో ఓ హెడ్ కానిస్టేబుల్ కాలుకు తీవ్ర గాయాలు కాగా, ఇన్‌స్పెక్టర్‌తో పాటు మరో కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలయ్యాయి. నిందితుడు సైఫ్‌పై అబిడ్స్, అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో హత్యాయత్నం కేసులు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. అబిడ్స్ ప్రాంతంలో డ్రగ్స్ కొనుగోలు, విక్రయాలు జరుగుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మహేందర్ యాదవ్‌కు
కారులోని వ్యక్తికి మరో వ్యక్తి వచ్చి అనుమానాస్పద ప్యాకెట్ అందజేయగా, అక్కడే మాటువేసిన పోలీసులు ప్యాకెట్ ఇచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారులో ఉన్న నిందితుడిని బయటకు దిగాలని ఆదేశించారు.




## సెప్టెంబర్‌లో మహేంవద్రగిరి వారహి

సుమంత్ హీరోగా సంతోష్ జాగర్లమూడి ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'మహేంద్రగిరి వారాహి' సోషియో ఫాంటసీ చిత్రాన్ని సెప్టెంబర్ 11న విడుదల చేయనున్నట్లు టీమ్ వెల్లడించింది. ఈ సినిమా కోసం రెండున్నరేళ్లు చర్చలు జరిగినట్లు సుమంత్ తెలిపారు. మధ్యలో ఈ సినిమా సందిగ్ధంలో పడిందని గుర్తుచేసుకున్నారు. ఇందులో ట్విస్ట్‌లు చాలా ఉన్నాయని తెలిపారు. ఓ స్టార్ హీరో దాదాపు 20 నిమిషాలు కనిపిస్తారని నిర్మాత మధు వెల్లడించారు. కథ నచ్చడంతో వెంటనే ఓకే చేశారు. వారాహి అమ్మవారిగా నటించారా లేదా.. మరేదైనా పాత్రలో కనిపిస్తారా అనేది స్క్రీన్‌పై చూసి తెలుసుకోవాలి. సంతోష్‌కు ఆధ్యాత్మికత, చరిత్ర గురించి చాలా విషయాలు తెలుసు. మొదట అనుకున్న కథలో కొన్ని మార్పులు చేసి దీన్ని రూపొందించాం. ఇందులో నటించడం చాలా ఆసక్తిగా అనిపిస్తోంది.

## పొలిమేర-3 లో అర్జున్



టాలీవుడ్‌లో హారర్, మిస్టరీ థ్రిల్లర్ జానర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న 'పొలిమేర' ఫ్రాంచైజీ ఇప్పుడు మూడో భాగంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. మొదటి భాగం ఓటీటీలో సంచలన విజయాన్ని నమోదు చేయగా, రెండో భాగం థియేటర్లలో భారీ వసూళ్లు సాధించి ఈ ఫ్రాంచైజీని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు 'పొలిమేర 3' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్న వేళ, చిత్రబృందం ప్రకటించిన అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక ప్రమోషనల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అర్జున్ ఎంట్రీతో 'పొలిమేర 3' కథ మరింత విస్తృతంగా, భారీ స్థాయిలో ఉండబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. హారర్, మిస్టరీతో పాటు యాక్షన్ అంశాలు కూడా ఈసారి మరింత బలంగా ఉండనున్నాయనే చర్చ సాగుతోంది.

## సౌండ్ ఇంజనీర్‌గా వస్తోన్న నారా రోహిత్




కథానాయకుడు నారా రోహిత్ జోరుమీదున్నారు. ఒకప్పుడు వైవిధ్యమైన కథలు, పాత్రలు ఎంచుకుని అలరించేవారు. ఆయన నుంచి సినిమా వస్తుందంటే ఏదో కొత్తదనం ఉందనే భావన ప్రేక్షకులకు కలిగేది. అయితే, కొంతకాలం విరామం తీసుకున్న నారా రోహిత్ గతేడాది 'భైరవం', 'సుందరకాండ' చిత్రాలతో మళ్లీ ట్రాక్‌లోకి వచ్చారు. ఇప్పుడు మరోసారి వరుస చిత్రాలతో అలరించడానికి సిద్ధమయ్యారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమాల కబుర్లు పంచుకుంటున్నారు. రామ్ గన్నీ దర్శకత్వంలో రోహిత్ ఓ సినిమాలో నటిస్తున్నారు. దీనికి 'కపాలి' అనే టైటిల్, ఫస్ట్‌లుక్‌ను తాజాగా విడుదల చేశారు. పురాణాంశాలతో నిండిన సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఇది రూపొందుతోంది. ఇక వెంకటేశ్-త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న 'ఆదర్శ కుటుంబం: హౌస్ నెం.47'లోనూ నారా రోహిత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఆయన పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు.





## త్వరలోనే రాకా షూటింగ్‌లోకి అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్,స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక పాన్-ఇండియా చిత్రం రాకా పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కొత్త షూటింగ్ షెడ్యూల్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం, చిత్రబృందం త్వరలో ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్‌లో అల్లు అర్జున్ ఇంట్రడక్షన్ సీన్ చిత్రీకరించనుంది. ఈ సీన్‌ను సినిమాకే హైలైట్‌గా నిలిచేలా అత్యంత భారీ స్థాయిలో ఎ÷-లాన్ చేసినట్లు తెలుస్తోంది.ఈ ఎపిసోడ్ కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించినట్లు సమాచారం. అట్లీ మార్క్ స్టైలిష్ విజువల్స్, హై వోల్టేజ్ యాక్షన్‌తో బన్నీ ఎంట్రీ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ ఇప్పటివరకు కనిపించని వైల్డ్ అండ్ రగ్గడ్ లుక్లో కనిపించనున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఇంట్రడక్షన్ సీన్‌లో ఆయన మేకోవర్, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ స్టైల్ అభిమానులను ఆశ్చర్యపరిచేలా ఉంటాయని సమాచారం. 'పుష్ప' తర్వాత మరోసారి పూర్తిగా భిన్నమైన పాత్రలో బన్నీ కనిపించనున్న నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. 'రాకా'లో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది.

## అఖిల్ వ్యక్తిగత జీవితంపై ట్రోలింగ్ జైన్ కులం, మతంపై విమర్శలు..


### పట్టించుకోని యువనటుడు



అక్కినేని హీరో అఖిల్ అక్కినేని తన వ్యక్తిగత జీవితంపై వచ్చిన ట్రోలింగ్‌కు తొలిసారి ఘాటుగా స్పందించారు. గతేడాది తన ప్రేయసి జైనబ్‌ని వివాహం చేసుకున్న తర్వాత సోషల్ మీడియాలో ఆమె వయసు, మతంపై వచ్చిన విమర్శలను తాము ఏమాత్రం పట్టించుకోలేదని స్పష్టం చేశారు. ప్రేమ, పరస్పర అవగాహన, ఒకరిపై ఒకరికి ఉన్న నమ్మకమే తమ బంధానికి అసలైన బలమని చెప్పారు. 'లెనిన్' సినిమాతో కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని అందుకున్న అఖిల్, ఓ తాజా పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. పెళ్లి తర్వాత సోషల్ మీడియాలో వచ్చిన నెగెటివ్ కామెంట్స్ గురించి అడగగా.. అలాంటి విషయాలకు తాము అసలు ప్రాధాన్యం ఇవ్వలేదని తెలిపారు. కొన్ని రోజుల పాటు సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్ గురించి ఆలోచించాలా? లేక జీవితాంతం నాతో ఉండే వ్యక్తితో సంతోషంగా జీవించడం గురించి ఆలోచించాలా? నాకు రెండోది ముఖ్యమైంది. అందుకే ట్రోలింగ్‌ను ఎప్పుడూ సీరియస్‌గా తీసుకోలేదని అఖిల్ అన్నారు. పెళ్లికి ముందే తమ జీవితంలో ఇలాంటి విమర్శలు వస్తాయని జైనబ్‌కు చెప్పినట్లు అఖిల్ వెల్లడించారు. నేను నటుడిని. నా జీవితంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో విమర్శలు తప్పవు. అందుకు సిద్ధంగా ఉండాలని నేను ముందుగానే చెప్పాను. ఆమె కూడా చాలా పరిణతితో అర్థం చేసుకుంది. వయసు, మతం గురించి వచ్చిన కామెంట్లను ఎంతో పాజిటివ్‌గా తీసుకుంది. అదే నాకు మరింత ధైర్యాన్ని ఇచ్చింది అని తెలిపారు. తన కెరీర్‌లో అత్యంత క్లిష్టమైన సమయంలో జైనబ్ తనకు అండగా నిలిచిందని అఖిల్ భావోద్వేగంగా చెప్పారు.

## ఆదర్శకుటుంబంలో చిట్టిబాబు గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్నచిత్రం 'ఆదర్శ కుటుంబం' వెంకీ 77వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను గాంధీ జయంతి సందర్భంగా, అక్టోబర్ 2వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. ప్రతి కుటుంబం గుర్తుపెట్టుకోవాల్సిన తేదీ.. అక్టోబర్ 2న ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతు న్నాయి..అంటూ మేకర్స్ హైప్ పెంచేస్తున్నారు. తాజాగా ప్రమోషన్స్‌లో భాగంగా వెంకీ పోషిస్తున్న చిట్టిబాబు పాత్ర గ్లింప్స్‌ను షేర్ చేశారు. కిచెన్‌లో ఏసీనా.. నాన్న నువ్వు వంట చేసేటప్పుడు హ్యాపీగా ఏసీ వేసుకుని చేసుకోవచ్చు. అవును నేను మ్యాన్ ఆఫ్ ది హౌస్. వాషింగ్ మెషిన్ కూడా ఉంది.. నీకు పని బాగా తగ్గిపోయినట్టేనని శ్రీనిధి శెట్టి అంటున్న డైలాగ్స్‌తో షురూ అయింది గ్లింప్స్. చిట్టిగారు అని రఘుబాబు అంటుంటే అస్తమానం తలతిప్పకండి బుజ్జిగారు మెడ పట్టేస్తుంది.. నాకు ఎవరేం పని చేసినా నచ్చదు. అందుకే అన్నీ నేనే చూసుకుంటానంటున్నాడు వెంకీ.. ఆదర్శ కుటుంబం అంటూ నారా రోహిత్ డైలాగ్స్‌తో ఎండ్ అయింది గ్లింప్స్. మొత్తానికి చిట్టిబాబుగా వెంకీ అండ్ ఫ్యామిలీ పక్కా వినోదాన్నిఅందించబోతుందని తాజా గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రంలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న




ఈ మూవీకి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న మొదటి ఫుల్ లెంగ్త్ సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.